భూ సర్వేలో అక్రమాలకు పాల్పడుతున్న సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి - ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర-డోన్ : భూములను పక్కాగా సర్వే చేసి వివాదాలు పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్షాపథకం కొత్త సమస్యలు మండల సర్వేర్ జగదీష్ సృష్టిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అన్నారు.మంగళవారం పట్టణంలో ని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, మండల కార్యదర్శి ఎస్ పులిశేఖర్, పట్టణ కార్యదర్శి బినారాయణలతో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పలు గ్రామాల్లో ప్రభుత్వం రీసర్వే కొనసాగుతుందని,మండల సర్వే సచివాలయాల సర్వేలతో కలిసి సర్వే చేస్తున్నారన్నారు. అక్కడ అనేక అక్రమాలు పాల్పడుతూ రైతులను భయాందోళనకు గురిచేస్తూ ఆందోళన సృష్టిస్తూ లక్షలాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు చెప్పిందే చేస్తూన్నాడని మండిపడ్డారు. ప్రభుత్వ నియమ నిబంధనలో ప్రకారం రి-సర్వే జరగడం లేదని, రీ-సర్వే మూడు స్థాయిల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ముందుగా గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి, సర్వే నెంబర్ల వారీగా తేదీలు నిర్ణయించి రైతులకు నోటీసులు జారీ చేసి కొలతలకు వెళ్లాలన్నారు.మొదటిస్థాయిలో కొలతలు కొలిచి హద్దులు ఏర్పాటు, రెండవ స్థాయిలో ఆసర్వే నెంబర్‌లోని రైతుల భూముల్లో సర్వే చేయాలన్నారు. మూడో స్థాయి డాక్యుమెంట్లు, పరిశీలన చేసి రైతుల పొలం తక్కువ ఎక్కువ ఉంటే సరిచేయాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. అనుభవంలో ఉన్నారా! లేదా ! అని పరిశీలించి అనుభవంలో లేకపోతే హద్దులు ఏర్పాటు చేసి, అందులో ఉన్న రైతులు ఒప్పుక్కోకపోతే పూర్తిగా రిపోర్టు తయారు చేసి మొబైల్‌కోర్టు ఏర్పాటు చేసి అక్కడ ఉన్న సమస్యను పరిష్కారం చేయాలన్నారు.మండలంలో 44 గ్రాములున్నాయని పెద్ద మండలం కావడంతో చాల సమస్యలకు పరి ష్కరం చూపవలసిన మండల సర్వేయర్ అవినీతికి అంతం లేదన్నారు. సర్వే కోసం నిర్ణయించిన తేదీలు ఇచ్చిన వాటి సక్రమంగా విధులకు హాజరు కారు. సక్రమంగా సమాదానం చేప్పడం ఈయనకు అలవాటు లేదన్నారు.అదికార పార్టీ నాయకుని

గ్రామంలో సర్వే జరుగుతున్న గ్రామంలో, తమ పార్టీకి వ్యతిరేకంగా ఉండీ భూయజమానులు భూమిని తగ్గిస్తానని బెదిరింపులు, లక్షల్లో డబ్బు డిమాండ్ చేయడం ఈయన అలవాటు ఒదన్నారు.. ఉడుములపాడు గ్రామ రెవెన్యూ సచివాలయం పరిధిలో అనేక అక్రమలకు పాల్పడుతూ పట్టా భూములు సైతం బెదిరించి నాయకుడు మాటవిని, కమిషన్ చెల్లించకుంటే సర్వేనెంబర్ రెడ్ మార్క్ పెడుతున్నానని బెదిరింపులకు దిగుతున్నట్లుఆరోపించారు.ఈసర్వేయర్‌కు శ్రీశైలంకు బదిలీ కాగా, తిరిగి డోన్‌కు డిప్యూటేషన్ వేసుకున్నారని,ఈవిషయాలపై కలెక్టర్‌కు రాతపూర్వంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25,అక్టోబర్ 2023

భువనేశ్వరి పోరాటానికి మద్దతు తెలుపండి

విశాలాంధ్ర - నంద్యాల : చంద్రబాబును అక్రమంగా జైలులో ఎన్ని రోజులు నిర్బంధించినా ప్రజల మనసు నుంచి ఆయనను క్షణం కూడా ఎవ్వరూ దూరం చేయలేరని తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ బయటకు రాని నందమూరి తారక రామారావు బిడ్డ భువనేశ్వరి ప్రజల్లోకి వచ్చి చంద్రబాబు కోసం పోరాటం చేయబోతున్నారని చంద్రబాబు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతి చెందిన వారి కుటుంబాలని పరామర్శించి, అరాచక పాలనను ఎండగట్ట డానికి 'నిజం గెలవాలి' అంటూ చిత్తూరు జిల్లా నారావారి పల్లె నుండి మన ముందుకు వస్తున్నారని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్య వాదులు మద్దతు తెలుపాలని కోరారు.
ఈ సమావేశంలో మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఇలియస్, మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేని పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ విజేత చాగలమర్రి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దసరా సందర్భంగా జరిగిన రాయలసీమ స్థాయి ఫుట్‌బాల్ పోటీలలో చాగలమర్రి జట్టు విజేత గా నిలిచింది.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ఈ పోటీలలో కడప,నంద్యాల జిల్లాలకు చెందిన 6 జట్లు పాల్గొంటున్నాయన్నారు.ఫైనల్స్‌లో కడప జట్టుపై చాగలమర్రి జట్టు 1-0 గోల్స్ సాధించి విజేతగా నిలిచింది.ప్రథమ స్థానంలో నిలిచిన చాగలమర్రి జట్టుకు దాత ఇర్షాద్ రూ 5 వేల నగదు,ట్రోఫిని,ద్వితీయ స్థానంలో నిలిచిన కడప జట్టుకు దాతరియాజ్ రూ.2 వేల నగదును అందజేశారు. పీడీ దాదాపీర్, నిర్వహకులు స్వర్ణకుమార్,మోచర్ల నరసింహ, సునీల్, మన్సూర్, పక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం గంగమ్మకు బోనాలు

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: వరుణ దేవుడి కరుణ కటాక్షాల కోసం మండలంలోని మాయలూరు, ఆర్.పాంపల్లె, పడిగే పాడు, పెద్దయమ్మనూరు, ఉయ్యాలవాడ గ్రామాల్లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శక్తి దేవతలైన పెద్దమ్మ, గంగమ్మ అమ్మవార్లకు గ్రామస్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. రబీ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా ఇప్పటివరకు భూమి పదునైన వర్షం కురవలేదు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని పై గ్రామాల ప్రజలు గంగమ్మకు బోనాలు నైవేద్యంగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బస్సు.. ద్విచక్ర వాహనం ఢీ

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరి పరిస్థితి విషమంగా మారినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే ఆళ్లగడ్డ మండలం ఓబులం పల్లెకు చెందిన ఏ.మహేశ్వర్ రెడ్డి, 28 అనే యువకుడు తన సోదరిని పండుగకు కోవెలకుంట్ల మండల పరిధిలోని అమ

దాలలో దించి తిరిగి తన ఊరికి వెళ్తుండగా కంపమల్ల దగ్గర ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఆవ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు సమాచారం మేరకు విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-అవుకు: మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన రైతు పోలేక నాగ సుబ్బరాయుడు గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మండల బలిజసంఘం అధ్యక్షుడు నారాయణ మృతుడు నివాసానికి చేరుకుని మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి,ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడు నాగ సుబ్బరాయుడు పదెకరాల పొలం కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేశాడు. పంటలో బాగా నష్టం వచ్చి దాదాపు రూ.30 లక్షల అప్పు చేసుకున్నాడని తెలిపారు. అప్పుబాధతో రోజు బాధ పడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కాపు సంక్షేమసేన నంద్యాల పార్లమెంటు అధ్యక్షుడు రామాంజనేయులు, హరి ప్రసాద్, రమేష్, సుబ్రహ్మణ్యం, గురు, కరుణ, విక్కీ, సుబ్రహ్మణ్యం, రామచంద్రుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా ఉన్న ఇద్దరు పిల్లలకు జంగమ సమాజ సేవా సంఘం ఆదోని డివిజన్ కమిటీ సభ్యులు రూ.41,116 ల ఆర్థిక సాయం అందజేసీ మానవత్వం చాటుకున్నారు. మంగళవారం జంగమ సమాజ సేవా సంఘం సమావేశాన్ని వసుంధర ఏజెన్సీ దుకాణంలో ఏర్పాటు చేసుకున్నారు. అనాధలుగా మిగిలిపోయిన ఇద్దరు చిన్నారులు జంగమ కులస్తులు కావడంతో జంగమ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్కురి మఠం మహర్షి విజయకుమార్ స్వామి దృష్టికి రావడంతో ఆయన కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎడి పురుషోత్తం, గౌరవాధ్యక్షులు ఎర్రిస్వామి, పరమేశయ్య స్వామి, మంజునాథ స్వామి, శివకుమార్ స్వామి, వీరభద్రయ్య స్వామి, పలువురు కమిటీ సభ్యులు చేయి చేయి కలిపి ఎవరికీ వంతుగా వారు ఆర్థిక సహాయాన్ని సేకరించి చిన్నారుల పోషణ బాధ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా జంగమ సంక్షేమ సంఘం కమిటీ నాయకులు మాట్లాడుతూ చిన్నారులు అనాధలు కాదని మేమందరం అండుగా నిలుస్తామని, చిన్నారులు మనోవేదన చెందకుండా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. పిల్లల చదువుకయ్యే ఖర్చు, బట్టలకు అయ్యే ఖర్చు జంగమ సంక్షేమ సంఘం కమిటీ భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా పండగ వేడుకలు

విశాలాంధ్ర- బనగానపల్లె: నియోజవర్గ కేంద్రం బనగానపల్లెతో పాటు మండల వ్యాప్తంగా దసరా పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం వేకువజాము నుంచి దుర్గామాత ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. పట్టణ , గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో పండగ నిర్వహించుకుని దేవుని టెంకాయలు కొట్టుకోవడం, సాయంత్రం గ్రామాల్లోని దేవాలయాల్లో టెంకాయ కొట్టుకోవడంతోపాటు జమ్మి చెట్టు దర్శించుకోవడం ద్వారా పం డుగ వేడుకలు ముగిశాయి. మంగళవారం సాయంత్రం ఇతర నగరాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యుల తిరుగు ప్రయాణంతో బస్టాండ్ జనంతో కిటకిటలాడింది.సోమవారం యాగంటి క్షేత్రంలో జమ్మిచెట్టు వద్ద ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందవరం చౌడేశ్వరికి ఆలయ ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారితోపాటు శమిపూజ, గ్రామోత్సవంనిర్వహించారు.

వ్యక్తిపై పీడీ యాక్ట్ నమోదు - ఎస్పీ రఘువీర్‌రెడ్డి



విశాలాంధ్ర -నంద్యాల: నంద్యాల ప్రాంతంలో నిరంతరం గూండా, బూట్ లెగ్గర్ కార్యకలా పాలకు, ఇతర ప్రాపర్టీ కేసులకు సంబంధించి క్రిమినల్ నేరాలకు పాల్పడుతూ సమాజంలోని ప్రజలకు ప్రమాదకరంగా మారడంతో మహానంది మండలానికి చెందిన నల్లబోతుల నాగప్ప అలియాస్ రాజు అలియాస్ శివారెడ్డిపై పిడి యాక్ట్ నమోదు చేసినట్లు ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. ఇతను గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూలు జిల్లా, అనంతపురం, కడప, ప్రకాశం జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 100కి పైగా ఇళ్లు, 30 గుళ్ళల్లో దొంగతనాలకి పాల్పడి ఇటీవలే 12 కేసుల్లో నేరం నిరూపణతో శిక్ష అనుభవించి జైలునుండి బయటికి వచ్చాడని, జైలు నుండి బయటికి వచ్చినా అతనిలో ఎలాంటి మార్పు రాకపోగా 2 నెలల క్రితం వరుసగా శిరివెళ్ళ మండలం వెంకటాపురం గ్రామ శివాలయం, మహాదేవపురం సర్వలక్ష్మీ నరసింహ దేవాలయ హుండీలను, నంద్యాల తాలూకా పరిధిలో కూడా దొంగతనాలు చేసి ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తూ జైలు పాలయ్యాడని, ఇతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానందున జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ ఇతనిపై పిడి యాక్ట్ కు ఉత్తర్వులు జారీ చేశారని,శిరివెళ్ల ఎస్ఐ అదుపులోకి తీసుకొని కడప కేంద్ర కారాగారానికి తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

మనం చేద్దాం జగనాసుర దహనం

మాజీమంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో

మాజీ ఎమ్మెల్యే భూమా ఆధ్వర్యంలో

మాజీ ఎమ్మెల్యే బీసీ ఆధ్వర్యంలో

కోవెలకుట్లలో

విశాలాంధ్ర- నెట్ వర్క్ : యువనేత నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు దేశం చేస్తుంది. రావణ దహనం - మనం చేద్దాం జగనాసుర దహనం అనే కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో బయట కొచ్చి నిరసన వ్యక్తం చేశారు.
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఎదుట సైకో పోవాలని నాయకులతో కార్యకర్తలతో కలిసి జగనాసుర దహనం చేయడం జరిగిందని పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని కోరుకుంటూ "సైకో పోవాలి" అనే పత్రాలను దహనం చేశారు.
నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో సైకో పోవాలి అని రాసిన పత్రాలను దహనం చేశారు.
ఆత్మకూరు టౌన్: శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం పట్టణంలో దేశం చేస్తోంది రావణ దహనం - మనంచేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట సైకో పోవాలి పాంప్లెట్ లను దహనం టిడిపి శ్రేణులు చేయడం జరిగింది.
కోవెలకుంట్ల :రావణాసుర దహనం-మనం చేద్దాం జగనాసుర దహనం అనే నినాదంతో అరాచక.. విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని కోరుతూ రాత్రి వీధుల్లోకొచ్చి సైకో పోవాలి- అని రాసి ఉన్న పత్రాలను దహనం చేశారు. సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయంగా ఈదసరా పండగని జరుపుకోవటం జరిగింని టీడీపీ రాష్ట్ర సెక్రటరీ గడ్డం రామక్రిష్ణరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో చేపట్టారు.
బనగానపల్లె: మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు "బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా "జగనాసుర దహనం" కార్యక్రమంను టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. సోమవారం రాత్రి స్థానిక పార్టీ కార్యాలయం నుండి సమీపంలో రాఘవేంద్ర బుక్ స్టాల్ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సైకొపోవాలి సైకిల్ రావాలంటే నినాదాలు చేస్తూ కరపత్రాలు దహనం చేశారు. మల్లికార్జున రెడ్డి, మిట్టపల్లి సర్పంచ్ తులసిరెడ్డిలు పాల్గొన్నారు.
హొళగుంద : ఆలూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ గారి ఆదేశాల మేరకు హొళగుంద మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం ముందు మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్యా ఆధ్వర్యంలో "మంగళవారం మనం చేద్దాం జగనాసుర దహనం" అనే కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ ఆదమ్, సీనియర్ నాయకులు గాదలింగ, తిప్పన్న, వీరన్న ,మండల యువత నాయకుడు మంజునాథ్ గౌడ్, మరియు నారానందమూరి అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా నాగేంద్ర

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: నంద్యాల జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా జిల్లా కలెక్టర్ మన జీర్ జిలానిసామున్ , జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిల నుండి ఉత్తర్వులు వచ్చినట్లు కుంపటి నాగేంద్రరావు మంగళవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ మండలిలో 20 సంవత్సరాలు మెంబర్‌గా ఉంటూ ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే వామపక్ష పార్టీకి చెందిన ప్రముఖ పత్రికలో 15 సంవత్సరాలు జర్నలిస్టుగా పని చేశానన్నారు. అందువల్ల ప్రభుత్వ అధికారులు నా సేవలను గుర్తించి నన్ను జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా ఎన్నిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నాకు అప్పగించిన పదవిని బాధ్యతారహితంగా నిర్వహిస్తానన్నారు.ప్రధానంగా ఎన్నిక పట్ల తోడ్పాటు అందించిన జిల్లా కలెక్టర్, అలాగే జాయింట్ కలెక్టర్ కి మరియు వినియోగదారుల పరిరక్షణ మండలి అధ్యక్షునికి భాషకి పత్రికాముఖంగా ధన్యవాదములు తెలిపారు.

ఘనంగా అమ్మవారి వసంతోత్సవం

విశాలాంధ్ర-అవుకు: శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న దసరా శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదో రోజు మంగళవారం అమ్మవారి వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆర్య వైశ్యులు ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పట్టణ పురవీధుల గుండా ఆర్య వైశ్యులు ఆనందంగా నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ వసంతోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం గూడూరు నాగప్రసాద్, గూడూరు సుబ్బ నరసయ్య లు పూజ ఉభయదారులుగా అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాలేపల్లి నాగేంద్ర కుమార్, ఆంజనేయులు, సత్యనారాయణ, వెంకటసుబ్బ నాగరాజు, నాగరాజు, జీవి సుబ్రహ్మణ్యం, మల్లెల సునీల్ కుమార్, బాబి, రాజేష్, వెంకటరమణ, మేడం సతీష్, వంకదార సతీష్, తాలేపల్లి జనార్ధన్, ప్రవీణ్, సురేంద్ర, మనోజ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని 80 బన్నూరు వైసీపీ యువ నాయకులు నూనెపల్లె ఎల్లారెడ్డి దసరా పండుగ సందర్భంగా మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణి చేశారు. ఈసందర్భంగా వైసీపీ నాయకులు ఎల్లారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా గొప్పవన్నారు. గ్రామంలో వారు ఇంటి ఇంటికి తిరు గుతూ చెత్తను సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర కీలకమన్నారు. గ్రామంలో ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని వారు తెలిపారు. వారి సేవలను అభినందించి దసరా పండుగ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్మికుల కు నూతన వస్త్రలను పంపిణి చేశారు. ఎల్లారెడ్డికి స్వచ్ఛభారత్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.నాగిరెడ్డి, రమణారెడ్డి, సామేలు, అంజి, రాజేష్, శ్రీను తెలుగు సాంబ, బాలు మల్లెపోగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయుడు సన్నిధిలో...

పాణ్యం-విశాలాంధ్ర: మండల పరిధిలోని ఎస్ కొత్తూరులో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పాణ్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి సురేష్‌స్వామి, సిబ్బంది సుబ్బారెడ్డిలు వెంకటేశ్వరరావు దంపతులకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. సీఐ వెంకటేశ్వరరావు దంపతులు స్వామి వారికి అభిషేకంలు,అర్చనలు,పలు విశేషాలు నిర్వహించారు.ఆలయఆశీర్వాద మండపంలో సీఐ దంపతులను అర్చకులు శాలువాతో పూలమాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

ప్రజా సేవలో పోలీసులు ప్రాణాలు లెక్కచేయరు

విశాలాంధ్ర - డోన్ రూరల్: ప్రజలకోసం పోలీసులు తమ ప్రాణాలను కూడా లెక్క చేయరని టౌన్ ఎస్ఐ శరత్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రతిఒక్క పోలీస్ పై ఉండటంతోనే కొన్ని సమయాల్లో పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడవలసి వస్తుందని ఆ పోరాటంలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం కోల్పోవడం విచారకరమన్నారు.అసాంఘికశక్తుల చేతుల్లో ప్రాణాల కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు చేయూత అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. అమరులైన పోలీసులకు అశ్రు నివాళి తెలిపారు. ఈ ర్యాలీలో నాగేష్, రామ్ లక్ష్మణ్, చాంద్‌బాష నాయక్, వెంకటేశ్వర్లు,ఓబులేసు, రూరల్ పోలీస్ స్టేషన్ వెంకటేశ్వర్లు, శివ కుమార్, భాస్కర్, మధు తదితులున్నారు.

అలరించిన దసరా వేషధారణలు

విశాలాంధ్ర -నంద్యాల : దసరా అంటే అందరికీ సంబరాల పండగ, అమ్మవారిని 9 రోజులు పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి అనుగ్రహం కోసం పూజలు చేస్తారు. అందరికీ మరింత ఉత్తేజాన్ని నింపే దసరా వేషాలు విశిష్టత గురించి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్, విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద దసరా వేషాలు వేసే కళాకారులతో తన సొంత ఖర్చుతో దసరా వేషాల కార్యక్రమాలను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దసరా వేషాల్లో అద్భుతంగా ప్రదర్శించిన టీమ్‌లకు మొదటి బహుమతి రూ.50 వేలు, కన్సోలేషన్ బహుమతులు ఐదు టీంలకు రూ.10 వేల చొప్పున ఎమ్మెల్యే శిల్పా అందజేశారు.

ఆకస్మికంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని ఉమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఎం మల్లికార్జున యాదవ్ (31) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల మేరకు సోమవారం రాత్రి మల్లికార్జున్‌కు మూత్రం బంధించడంతో కడుపు నొప్పికి గురయ్యాడు.కుటుంబ సభ్యులు గమనించి అతని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మంగళవారం కోలుకోలేక మృతి చెందాడు. పండగపూట సోమవారం ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులుఆవేదన చెందుతున్నారు. మల్లికార్జున కు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. నిరుపేదైనా మల్లికార్జున ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పూర్ణాహుతి తో ముగిసిన దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర- శ్రీశైలం : శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల చివరి రోజు మంగళవారం పూజల్లో భాగంగా మండపారాధనలు, కలశార్చనలు జపాను ష్టానాలు కుంకుమార్చనలు, చండీ, రుద్ర, జయాధిహోమాలు అమ్మవారి యాగశాలలో చండీయాగా పూర్ణాహుతి స్వామి వారి ఆగశాలలో రుద్రయాగ పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు.

నందివాహన సేవ :

సాయంకాల పూజల్లో భాగంగా అమ్మవారిని భ్రమరాంబదేవి అలంకారంలో అలంకరింపజేయుంచి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులనునంది వాహనంపై వేయించింప చేయించి ఆలయ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో పలు రకాల పూలతో అలంకరించి ఉత్సవపూజలు, అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మేళ తాళాలతో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఆలయఉత్సవం నిర్వహించి జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవిశేష కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు ధర్మకర్తల మండల సభ్యులు ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీశైలం మహా క్షేత్రంలో దసరా ఉత్సవాలలో భాగంగా చివరి రోజు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు తెప్పోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక తెప్పను ఏర్పాటు చేసి పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరింపజేయించి తెప్పపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేంచింప చేయించి ఆలయ పుష్కరణలో విహరింప చేశారు తెప్పపై వేయించిన స్వామి అమ్మవార్లకు సోడాశోపచార పూజలు అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా

కన్నుల పండగ తెప్పోత్సవం-వేలాదిగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, అక్టోబర్ 2023

బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

విశాలాంధ్ర-హెరాళగుంద : మండలంలోని నేరానికి దేవరగట్టు స్వామి బన్నీ ఉత్సవం సందర్భంగా 100 సీసీ కెమెరాలు, 600 ఎల్ఈడీ లైట్లు, డ్రోన్ కెమెరా, వీడియో కెమెరాల ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. బన్ని ఉత్సవానికి 1000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రఏర్పాటు చేశామన్నారు. బన్నిఉత్సవాన్ని తిలకించడానికి వచ్చే చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. సంప్రదాయాన్ని గౌరవిస్తాం... పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 24 వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీమాలమల్లేశ్వర స్వామి బన్నిఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని ఎస్పీ కృష్ణకాంత్ మంగళవారం పత్రిక ప్రకటనలు తెలిపారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 1000 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో అడిషనల్ ఎస్పీ ఒకరు , 9 మంది డిఎస్పీలు, 29 మంది సిఐలు, 66 మంది ఎస్సైలు, 155 మంది ఏఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు, 377 మంది కానిస్టేబుళ్ళు, 48 స్పెషల్ పార్టీ బృందాలు, 2 ప ట్లూన్ల ఎపిఎస్పీ బలగాలు, 185 మంది హెూంగార్డులు బన్నిఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగంగట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి సృష్టిస్తే అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడంతో తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల 15 గ్రామాల్లో పోలీసు, రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.10 గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేసినట్లు తెలిపారు.నాటుసారా, కర్ణాటక లిక్కర్‌ను సీజ్ చేయడం జరిగిందన్నారు. నాటుసారా విక్రయదారులు, కర్ణాటక లిక్కర్ అమ్మేవారిపై 15 కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారితో పాటుగా అక్రమమద్యం రవాణా చేసే వారిని గుర్తించి 100 మందిని బైండోవర్ కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ విజ్ఞప్తి చేశారు.

కాటేసిన కరువు- అయోమయంలో వ్యవసాయ రంగం

ఖరీఫ్‌గా తగ్గిపోతున్న పంటల సాగు
లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు
వేలల్లో అప్పులు మిగిలాయంటున్న రైతన్నలు
దిక్కుతోచని స్థితిలో రైతన్న- తప్పని వలస బాట
తమను ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న కర్షకుడు

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : వరుస కరువు కాటకాలతో అల మటిస్తున్న వ్యవసాయరంగం ఈఏడాదైనా సంపూర్ణమైన వర్షపాతం నమోదయి అధిక దిగుబడులు వస్తాయని ఆశించిన అన్నదాత నోట్లోమట్టి కొట్టడమే నిజమెరిగిన సత్యమని చెప్పవచ్చు. అధికలోటు వర్షపాతం నమోదుతో 'ఖరీఫ్' మొదలుకొని 'రభీ'ను కూడా కరువు కాటేసింది.అత్యల్ప వర్షపాతం నమోదుతో అనావృష్టి సంభవిస్తుంది. అనావృష్టి నీటి లభ్యతపై, పంటలపై దుష్ప్రభావాలకు దారితీస్తుంది. నియోజకవర్గంలో ప్రభుత్వం గణాంకాల మేరకు రైతులు సాగు చేసుకున్న ఆశించిన మేరకు వర్షాలు పడకపోవడంతో రైతులకు అప్పుల కుప్పగా నెత్తిన పెట్టుకుని వలస బాట పడుతున్న సంగతి తెలిసిందే. రుతుపవనాలపై ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తూ జీవనాధారం గడిపే కుటుంబాలు దాదాపు 90 శాతం ఉన్నాయి. భూమిలేని నిరుపేదలు కూడా వ్యవసాయ రంగంపై ఆధారపడుతూ వ్యవసాయ కూలీలుగా గాను కౌలు రైతులుగా గాను జీవనాన్ని గడుపుతున్నారు. ఈఏడాది ఖరీఫ్లో పత్తి 19,673 హెక్టర్ లలో సాగు చేశారు. మిరప 7,331 హెక్టర్ లలో, వేరుశనగ 1083 యాక్టర్లలో సాగు చేశారు.రభీ సీజన్లో వాము,శనగలు,జొన్నలు పలురకాల పంటలు 2,441 హెక్టార్లలో సాగు అవ్వాల్సి ఉండగా,కేవలం 129 హెక్టర్లలో మాత్రమే సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి అక్టోబర్ చివరిదాకా సాధారణంగా 595.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 464.6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదయింది.ఖరీఫ్ సీజన్ రబీ సీజన్ సాఫీగా సాగాలంటే సాధారణ వర్షపాతం తప్పనిసరిగా కావాల్సిందే,కానీ 131 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం నమోదవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోయాయి. మిరప రూ. లక్ష, పత్తి, వేరుశనగ, వివిధ రకాల పంటలకు రూ.50వేలు ఎకరానికి పెట్టుబడి పెట్టి నష్టపోవడం జరిగింది.

వర్షపాతనమోదు కేంద్రాలు స్థానికంగానే ఉండాలి : మండల పరిధిలో 44 గ్రామాలు ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో 14 వర్షపాత నమోదు కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో-8, గ్రామాల్లో -6 వర్షపాత నమోదు కేంద్రాలున్నాయి. వాటిలో 4 కేంద్రాలు పనిచేయడం పని చేయడం లేదు. పట్టణంలో ఎత్తైన భవంతులు, చెట్లు, టవర్స్ పట్టణ అంచున ఎత్తైన కొండలు కారణంగా తరచు పట్టణంలో వర్షం కురుస్తుంది. పట్టణంలో నమోదైన వర్షపాతం నివేదికలే ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ అధికారులు పంపడం తో గ్రామాలు రైతులకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుంది. అధికారుల స్పందించి గ్రామాల్లో వర్షపాత నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ కురిసిన వర్షం ఆధారం గానే ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

బోరు బావులు ఇంకిపోయాయి

ఖరీఫ్ ప్రారంభంలో కొంత మేరకు వర్షం బాగానే పడింది. నమ్మకంతో ఒక ఎకరా నాకుంది మరో ఎకరా కౌలుకు చేసి మిరప సాగు చేశాను. వర్షాలు లేక బోరుబావి ఇంకి పోయింది. ఎకరాకి రూ.లక్ష పెట్టుబడి పెట్టి నష్టపోయాను.కాలం చెల్లే కొద్ది బోరు బావుల్లో నీళ్ల ఇంకిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం ఆదుకోకపోతే అప్పుల బాధతో ఆత్మహత్యలు తప్పవు.
-బి. రంగస్వామి, రైతు నారాయణపురం.

పాలకులే రైతు గోడుకు కారకులు

ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగం కుదేలు కావడానికి పాలకులే ప్రధాన కారకులుగా నిలుస్తున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన మిరప,పత్తి రూ.50 వేలు, టమోటా, కొర్రలు, ఆముదాలు ఇతర పంటలకు రూ.30వేలు ప్రభుత్వం ఇవ్వాలని సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో పంటల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాం.మేము కోరుతున్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిష్కరించాల్సిందే. **-రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మిరెడ్డి**

ప్రభుత్వానికి నివేదికలు పంపాం

అధిక లోటు వర్షపాతం నమోదవడంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు చిన్న పెండేకల్, బసరకోడు, పాండవగల్, విరుపా పు రం నాలుగు గ్రామాలు పైలెట్ గ్రామాలుగా తీసుకుని లోటు వర్షపాతం నమోదయిందని ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగింది. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్న మేము రైతులను ఆదుకునేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.
-మండల వ్యవసాయ అధికారి అశోక్ కుమార్‌రెడ్డి

సాహసమే ఊపిరిగా..

గుండె జల్లు మనిపించిన యువకుల విన్యాసాలు
గుడికల్‌లో యువకుల సాహస విన్యాసాలు

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : దసరా వచ్చిందంటే చాలు ఆగ్రామంలో యువకులు విన్యాసాలు చేసేందుకు సిద్ధమవుతారు... యువకులు గ్రూప్‌లుగా విడిపోయి ఎవరి ప్రతిభతో వారు ముందుకు వచ్చి సినిమా ఫీట్లను తలపించే సాహస కృత్యాలతో చూపరులను అబ్బుర పరచడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ప్రతి ఏడాది ఏదో ఓ కొత్త తరహాలో సాహస విన్యాసాలను ఏడాది పాటు నేర్చుకొని దసరా రోజు. మరుసటి రోజు ఆసాహసా లను ప్రదర్శించి పలువురి చేత ఔరా.. అనిపించుకుంటారు.కర్నూలు జిల్లా గుడికల్ ఆ గ్రామ యువకులు. మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా రెండు రోజుల పాటు యువకులు నిర్వహించే విన్యాసాలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాదిసైతం యువకులు తమ ప్రదర్శనలతోచూపరులను అలరించెందుకు సిద్ధమవుతున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం యు వకులు వివిధ రకాల విన్యాసాలు చేస్తూ తమ ప్రతిభను చాటుతూ వస్తున్నారు. ఈఏడాది గ్రామంలోని చింతన వ్యాయామశాల, రామమ్మగల్లీ, గచ్చిని గల్లీ, యు వకులు గ్రామపెద్దలు రుద్రగౌడు, గౌడప్పగౌడ్, పురుషోత్తంగౌడుల ఆధ్వర్యంలో విన్యాసాలను ప్రదరించెందుకు సన్నద్ధమయ్యారు. యువకులు ఒక్కొక్కరు ఒకొక్క విన్యాసాలను ప్రదర్శిస్తారు.

బండి చక్రా నికి కింద రెండు సిలిండర్లు కట్టి పది అడుగుల పైన ఏర్పాటు చేసిన నిచ్చెనపై నీవుకు ఇనుపకడ్డీలు గుచ్చుకని పైకి లాగటం, మరో యువ కుడు కట్టెలమధ్య ఏర్పాటుచేసి ట్యూబ్ లైట్లను మోటారుపై వస్తు పగలగొట్టడం, బండరాళ్లకు తాళ్లు కటి చీపురు గుచ్చుకున్న ఇనుప చువ్వలతో పది అడుగుల పైన నిచ్చేనపైకి లాగటం, కాళ్లకు, చేతులకు తాడుకట్టుకొని పైకి లాగటం, పెద్ద డబ్బాల్లో నిప్పుపెట్టి వాటిపై జంప్ చేయటం, కర్రసాము చేయటం వంటి సాహస విన్యాసాలు యువకులు చేసిన విన్యాసాలను చూస్తున్నంతసేపు చూపరులను ఒళ్లు గోగుర్పాటు కలిగిస్తుంది.

విన్యాసాతిలకించేందుకు గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి-కాంగ్రెస్

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : ఈ ఏడాది వర్షాలు లేక పంటలు పండక అప్పుల పాలైన అన్నదాతను ఆదుకునేందుకు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.నూర్ డిమాండ్ చేశారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎండి.నూర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా ఈసారి సాగు చేసిన ప్రతిపంట ఎండిపోయి ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి అప్పుల పాలైన అన్నదాతను ఆదుకునేందుకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.రైతులకు బ్రతుకు భారమై సుదూర ప్రాంతాలకు నగరాలకు, పట్టణాలకు వలసలు వెళుతున్నారని వలసలను అరికట్టడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలం చెందాయన్నారు. వలసలు వెళుతున్న కుటుంబాలలో పిల్లలు చదువుకునేందుకు ప్రతి గ్రామంలో హాస్టల్ ఏర్పాటు చేసి పిల్లలను విద్యావంతు లుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎమ్మిగనూరు వచ్చారు కానీ బటన్ నొక్కడంలో సరిపోయింది.వ్యవసాయ రంగాన్ని విస్మరించకుండా పూర్తిస్థాయిలో గుర్తించి బటన్ నొక్కి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి ప్రకాష్, తాయన్న, జయరాం, హనుమంతు,నాగరాజు, కళందర్, హుస్సేన్ భాష తదితరులు ఉన్నారు.

డీఎస్టీ భవనం కూల్చివేత..అక్రమంగా దుంగలు అమ్మకాలు

విశాలాంధ్ర -దేవనకొండ : మండల కేంద్రమైన దేవనకొండ ఎంపీడీవో కార్యాలయం వెనుక వైపు గల డీఎస్టీ హాస్టల్ భవనాన్ని అధికార పార్టీ నేతకి చెందిన కొంతమంది వ్యక్తులు కూల్చివేయడం జరిగింది. భవనం పాతది కావడంతో కలప దుంగలు అధికంగా భవన నిర్మాణానికి వాడడం జరిగింది. దుంగలు నాణ్యమైనవి కావడంతో మార్కెట్‌లో మంచి ధర పలుకుతోంది. దాంతో వాటిని అమ్మేసి సొమ్ము చేసుకోవాలని అధికారపార్టీ నేతకి చెందిన సోదరుడు వ్యవహారం నడిపినట్లు సమాచారం. అధికారకంగా ఎలాంటి ఆదేశాలు రాకముందే ఓ అధికార పార్టీకి చెందిన సోదరుడు అంతాతానే అన్నట్లుగా భవనం పెకిలించి దుంగల అమ్మకాలు జరుపుతున్నట్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో అక్రమ కూల్చివేత పనులు నిలిపి వేసినట్లు సమాచారం. ఎంపీడీవో గౌరీదేవిని వివరణ కోరగా భవనం కూల్చివేసినట్లు తనదృష్టికి వచ్చినట్లు తెలిపారు. పండుగ సెలవులు కావడంతో తమ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి అక్రమంగా భవనం కూల్చివేత పనులు జరగకుండా చూశామన్నారు. పని దినాల్లో కార్యాలయానికి వచ్చాక విచారించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు

రాజకీయ కుట్రతోనే బాబుపై కేసులు

విశాలాంధ్ర- పెద్దకడబూరు : రాజకీయ కుట్రతోనే బాబుపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ ప్రభుత్వం జైల్లో పెట్టిందని తెలుగు దేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి విమర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం మండల పరిధిలోని చిన్నకడబూరు, హెచ్ మురవణి, పెద్ద కడబూరు గ్రామాల్లో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో నిరసిస్తూ జగనాసుర దహనం-సైకో పత్రాలు దహనం చేశారు. సైకో పోవాలి - సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి గెలుపే ధ్యేయంగా భావించేదే విజయదశమి అన్నారు. ఎలాంటి ఆధారాలు చూపకుండా రాజకీయ కక్షతోనే అక్రమకేసులో అరెస్టుచేసి ఈ సైకో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏసేపు, మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, దశరథరాముడు, నరసన్న, సత్యన్నగౌడ్, ఇమ్మానియేలు, లక్ష్మన్న, ఆదాము, నాగరాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కిటకిడాలాడిన దేవి ఆలయాలు

విశాలాంధ్ర- హెరాళగుంద : మండల కేంద్రమైన హెూలగుందలో మంగళవారం బన్ని మహంకాళమ్మ దేవి దేవి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి .విజయదశమి పర్వదినం సందర్భంగా దేవి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు .జమ్మి చెట్టుకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బన్నీ మహంకాలమ్మ దేవి ,దేవమ్మ దేవి, సిద్దేశ్వర స్వామి ,సాయిబాబా ,మారమ్మ ,సుంకులమ్మ దేవి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు .నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవిఆలయాలను నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు .భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు.

అర్లబండ శాంభవిదేవి సన్నిధిలో తిక్కారెడ్డి

విశాలాంధ్ర-కోసిగి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని అక్రమ అరెస్టు నుంచి త్వరగా బయటపడాలని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆర్లబండ గ్రామంలో వెలసిన శ్రీశాంభవిదేవిని తిక్కారెడ్డి మంగళవారం దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మఠం పీఠాధిపతులు శ్రీ మర్రిస్వామి తాత పూలమాల, శాలువా వేసి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో మీకు అంత మంచి జరగాలని ఆ భగవంతుడు శ్రీ శాంభవి దేవి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పంచలింగాల చెక్‌పోస్టు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు దగ్గర ఉన్న కర్నూలు జిల్లా, పంచలింగాల చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆంధ్ర - తెలంగాణ బార్డర్ చెక్ పోస్టులలో ఓటర్ల ను ప్రభావితం చేసే నగదు , మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, అనుమతులు లేకుండా సరఫరా చేసే ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని, చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐలు ప్రసాద్, శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్, ఎస్సైలు, సెబ్ పోలీసులు ఉన్నారు.

ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్: మండలం పరిధిలోని ఎస్ ఆర్ బి సి కాలనీలో వృద్ధులకు ప్రభాస్ జన్మదిన శుభాకాంక్షలు రెబెల్ టీం అభిమానులు తెలిపారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, పాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని సినిమాలు సక్సెస్ ఫుల్ గా పెద్ద నటుడుగా ఉండాలన్నారు. ఇటువంటి రెబల్ మళ్లీ కొత్త సినిమాలు తీస్తూ ప్రేక్షకులను రెబల్ గుర్తించబడుతున్నారు. వ్యక్తులు, చందు రఘు, మద్దిలేటి, కళ్యాణ్, గోపాల్, సురేష్, ఉపేంద్ర స్వామి, తదితరు అభిమానులు పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవం

విశాలాంధ్ర- చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు,చాగలమర్రి గ్రామాల్లో శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు.అమ్మవా రిని పల్లకీలో పురవీధుల గుండా ఊరేగిస్తూ రంగులు చల్లుకొని వసంతోత్సవం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అధ్యక్షులు ముడియం నరసింహరావు, లక్ష్మణ బాబు, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు,యువజన సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

విశాలాంధ్ర- వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామానికి చెందిన ఉండ్రా నడిపి లింగమయ్య అనే వ్యక్తి ఈనెల 21న తనకు జ్వరం వస్తుందని, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు చూపిం చు కోవడానికి అక్కడకు వెళ్లారు. అయితే నాటి నుండి ఇంత వరకు కనబడలేదు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 90526 35446, 95422 80655 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హింసకు దిగకుండా సంప్రదాయ ఆచారాలను గౌరవిద్దాం- మంత్రి జయరాం

విశాలాంధ్ర- హెరాళగుంద: మండలంలోని నేరణికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం సందర్భంగా మంగళవారం కార్మికశాఖ మంత్రి గుమ్మ నూరు జయరాం, దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు తాలూకా వైసీపీ పార్టీ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రి జయరాం మరియు వారి సోదరులకు వైసీపీ నాయకులు వీరనాగప్ప, సోమప్ప, రామునాయక్, మంజు నాయక్, రామయ్యలు బాణలు కాల్చి ఘనంగ స్వాగ తించి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సింహాసన గుడిఆవరణంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవరగట్టు బన్నీ ఉత్సవం ఎన్నో ఏళ్ల నుండి నడుస్తుందని సంప్రదాయబద్ధంగ స్వామివారి కల్యాణోత్సవం అశేషభక్తుల నడుమ జరుగుతుందన్నారు. భక్తులు ఎవరుహింసకు దిగకుండా, అల్లర్లకు పాల్పడకుండా ,రక్తపాతం లేకుండాబన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అందరూ ఒక కుటుంబ సభ్యుల లాగా కలిసిమెలిసి బన్నీ పండుగను సంప్రదాయ బద్ధంగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. బన్నీ ఉత్సవాలను తిలకించేందుకు కర్ణాటక , మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు పాల్గొంటారని అందుకోసం భక్తులకు అన్ని వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా ఎస్పీజి కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో 1100 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, త్రాగునీరు, సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు తోపాటు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు .బన్నీ ఉత్సవం రక్తపాతంగా. కర్రల సమరంగ జరుగుతోందంటూ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయని అలాంటిది ఏమీ జరగడం లేదు అని మంత్రి జయరాం స్పష్టం చేశారు. రాష్ట్రాభివృదికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయురారోగ్యంతోపాటు శక్తిని ప్రసాదించాలంటూ ,ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వెంటనే వర్షాలు కురిసి ప్రజలు రైతులు సుఖంగా ఉండాలంటూ మాల మల్లేశ్వర స్వామికి దేవదేవుడికి ప్రార్థించానన్నారు. కరువు కాటకాలు నుండి ప్రజలను కాపాడాలనీ కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరికీ ఆరోగ్యం కల్పించడానికి మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఇంటి ముంగిట వైద్య సదుపాయం కల్పించి ఉచిత మందులను పంపిణీ చేశారని కొనియాడారు. దేవరగట్టు నుండి కొత్తపేట వరకు వెళ్లే రోడ్డును రూ.20 లక్షలతో సీసీ రోడ్డు వేయిస్తానని, దేవంగట్టు ఆలయ అభివృద్ధికి కృషి మంత్రి గుమ్మనూరు చేస్తానన్నారు. సమావేశంలో సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున ,జడ్పీటీసీ ఏలూరు శేఖర్ పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -వెల్దుర్తి రూరల్ : మండల కేంద్రమైన వెల్దుర్తి సమీపంలోనిఎల్లమ్మ గుడి వె నుక వైపు సర్వే నెంబర్ 328-1నందు బెస్త పెద్ద రామాంజినేయులు పొలములోని రేగి చెట్టుకు గుర్తుతెలియని మగ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే... మృతుడివయస్సు 30 సంవత్సరాలు ఉం టుందని, ఎత్తు 5.3 అడుగులు. మృతుడి శరీరంపై సగం ఎర్రని, సగం నల్లని, తెలుపు చారలుగల మొలతాడు తప్పా ఎలాంటి దుస్తులు లేవన్నారు. మృతుడు రెండు డ్రాయర్లకు సంబందించిన ఎలాస్టిక్ బెల్టులతో చెట్టుకొమ్మ కు ఉరివే సుకున్నాడు. చెట్టుకింద, చెట్టుపైన ఒక కొమ్మపై అతను తనకు సంబంధించిన దుస్తులు, అతనికి సంబంధించిన ఇతర వస్తువులను కాల్చి నట్లుగా అక్కడ ఆనవాళ్లున్నాయి. మృతుడికి సంబందించిన వ్యక్తులు ఎవ రైనా ఉంటే 91211 01118 నంబరుకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.